ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పెద్దపల్లి

జిల్లా వార్తలు

5★

ఆదివారం 12 జనవరి 2025



ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలి

కమాన్‌పూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలుచేయాలని సైకిల్ యాత్రికుడు కుడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి ఆలయానికి శ్రీనివాస్ చేరుకున్నాడు. ఈ సందర్భంగా ఉద్యమకారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఉద్యమకారులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి రామస్వామి, ప్రతాప్‌రెడ్డి, కళ్లెపల్లి నర్సింగం, ఆడెపు సామ్రాట్, రాజేశం, భూపెల్లి మల్లేష్, ఆరెందుల ప్రకాష్, రవివర్మలతో పాటు తదితరులు ఉన్నారు.



సంబరాల సంక్రాంతి

సంబరాల సంక్రాంతి వచ్చింది. ఊరూ.. వాడా.. పట్టణం.. నగరం.. అనే తేడా లేకుండా సందడి మొదలైంది. మహిళలు ఇప్పటికే పిండి వంటలు పూర్తి చేసుకుని పండగ పూజలకు సిద్ధమవుతున్నారు. గ్రామాల్లో గంగిరెద్దుల వారి సన్నాయిలు, హరిదాసుల కీర్తనలు ప్రారంభమయ్యాయి. యువతులు తమ వాకిళ్లను ముగ్గులతో నింపుతున్నారు. బాలలు గాలిపటాలతో హల్‌చల్ చేస్తున్నారు. మూడు రోజుల పండగను ముచ్చటగా జరుపుకునేందుకు ఉమ్మడి జిల్లా వాసులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

◆ ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్

6,7 పేజీల్లో



న్యూస్ బాక్స్

వాటర్ కూలర్ల పంపిణీ

జ్యోతినగర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): ఎన్టీపీసీ ప్రభావిత ప్రాంతంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సీఎస్ఆర్ పథకం కింద ఎన్టీపీసీ యాజమాన్యం శనివారం వాటర్ కూలర్లను పంపిణీ చేసింది. ఎన్టీపీసీ సీజీఎం(హెచ్‌వోపీ) చందన్ కుమార్ సామంత ఈడీసీలో జరిగిన కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కూలర్లను అందజేశారు. కార్యక్రమంలో జీఎంలు, ఏజీఎం(హెచ్ఆర్) సిక్దర్, సీఎస్ఆర్అధికారి యుగంధర్‌రావు పాల్గొన్నారు.


ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

కళ్యాణ్‌నగర్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సందర్భంగా సికింద్రాబాద్ జేబీఎస్ నుంచి గోదావరిఖనికి 45 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్టు గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సికిందరాబాద్‌తో పాటు కరీంనగర్ రూట్‌లలో స్పెషల్ బస్సులను నడుపుతున్నట్టు, 25రెగ్యులర్ సర్వీస్‌లకు అదనంగా 45 సర్వీసులు నడుపుతున్నట్టు, ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు.

ఎల్‌వోసీ అందజేత

కమాన్‌పూర్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండారం గ్రామానికి చెందిన కుందుల ఓదెలు అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. తనను ఆదుకోవాలంటూ మంత్రి శ్రీధర్ బాబుకు ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా రూ.3లక్షల ఎల్‌వోసీ మంజూరు చేశారు. శనివారం కుటుంబసభ్యులకు మంత్రి సహాయకుడు చెక్కును అందజేశారు.

- కొత్త మండలాలకు పెరుగుతున్న డిమాండ్
- కొలనూర్, దొంగతుర్తిలను మండలాలు చేయాలి
- ప్రభుత్వానికి గుంజపడుగు, గర్రెపల్లి మండలాల ప్రతిపాదన
- రాఘవాపూర్, జనగామ కోసం కసరత్తు
- ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారిన వ్యవహారం



రెవెన్యూ గ్రామాలతో కూడిన రాఘవాపూర్ మండల అంచనా మ్యాప్



కొలనూర్‌ను మండలంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మాకూ మండలం కావాలి

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

"మాకు మండలం కావాలి.." అనే డిమాండ్లు జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇది కొంత అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారింది. జిల్లాలో ఎప్పటినుంచో మంథని మండలం గుంజపడుగు, సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిని మండలాలుగా చేయాలనే ప్రతిపాదనలున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారి స్థానిక సంస్థల పదవీ కాలం ముగియడంతో ఇదే అదనుగా గుంజపడుగు, గర్రెపల్లిని మండలాలు చేసేందుకు మంత్రి, ఎమ్మెల్యేల సూచనల మేరకు జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. ఇప్పుడు కాకపోతే మళ్లీ ఐదేళ్ల వరకు కొత్త మండలాలు కావని భావిస్తున్న అధికార పార్టీకి చెందిన నాయకులతో పాటు, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు మరికొన్నింటిని మండలాలు చేయాలనే డిమాండ్లను ప్రభుత్వం ముందుకు తీసుకవెళతున్నారు. పది రోజుల క్రితం గుంజపడుగు, గర్రెపల్లికి తోడు పెద్దపల్లి మండలం రాఘవాపూర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జనగామను అర్బన్ మండలంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని ఆ ప్రాంతానికి చెందిన అధికార పార్టీకి చెందిన నాయకులు ఎమ్మెల్యేలపై ఒత్తిడి తీసుకరావడంతో ఆ రెండింటిని మండలాలుగా ప్రతిపాదించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

రామగుండం మున్సిపల్ పరిధిలో ఇప్పటివరకు రామగుండం మాత్రమే అర్బన్ మండలంగా ఉంది. దీని పరిధిలో రెండున్నర లక్షలకు జనాభా ఉండడంతో ఒక మండలం ద్వారా ప్రధానంగా రెవెన్యూ కార్యాలయం ద్వారా ప్రజలకు కావాల్సిన వివిధ రకాల సర్టిఫికెట్లు వేగంగా జారీ కావడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒకప్పుడు గ్రామ పంచాయతీగా ఉన్న జనగామ పేరిట మరొక అర్బన్ మండలాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు వచ్చాయి. జనగామ, గోదావరిఖనిటౌన్, ఝైటింక్లయిన్‌కాలనీ, అల్లూరు, పోతనకాలనీ, వీర్లపల్లి ప్రాంతాలను కలుపుతూ మండలంగా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌ను మండలంగా చేయాలని ఇందులో సబితం, రంగాపూర్, దేవునిపల్లి, అందుగులపల్లి, గట్టుసింగారం, గౌరెడ్డిపేట, అప్పన్నపేట, బ్రాహ్మణపల్లి, రాగినేడు, కనగర్తి, పాలితం, కాపులపల్లి, కాసులపల్లి, కుర్మపల్లి గ్రామాలను కలుపుతూ మండలంగా ఏర్పాటుచేయాలనే ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నట్లు సమాచారం. ఈ మండలాలను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణారావు, రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ ప్రతిపాదించారు. వీటికి సంబంధించి రెవెన్యూ పరిధి మ్యాపులు కూడా సిద్ధం అయ్యాయి.

● రాజకీయ నాయకులు, ప్రజల నుంచి ఒత్తిడి..

ఓదెల మండలం కొలనూర్, ధర్మారం మండలం దొంగతుర్తిని మండలాలుగా ఏర్పాటు చేయాలని ఆ పరిసర ప్రాంతాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీలకు

మిగతా 8వ పేజీలో...

రామగుండాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..

- ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ - షాపింగ్ కాంప్లెక్స్‌కు భూమిపూజ



షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

గోదావరిఖని, జనవరి 11(ఆంధ్రజ్యోతి): కోల్‌బెల్ట్‌లో అన్ని ప్రాంతాల కంటే రామగుండాన్ని అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. శనివారం చౌరస్తా సమీపంలోని గాంధీ మార్కెట్‌లో రూ.24కోట్లతో నిర్మించబోయే షాపింగ్ కాంప్లెక్స్ భవనానికి రాజ్‌ఠాకూర్ భూమి పూజ చేశారు. మరో రూ.15కోట్లతో జరగబోయే అభివృద్ధి పనులను సైతం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి నిధులతో ఈ పనులన్నీ జరుగనున్నాయని, సింగరేణి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు కొనసాగిస్తామన్నారు. పట్టణ అభివృద్ధి, నగర సుందరీకరణలో భాగంగా ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. ఏడాదిలోపు షాపింగ్ కాంప్లెక్స్ పూర్తిచేయిస్తామన్నారు. రామగుండం అభివృద్ధి సహకరిస్తున్న సింగరేణి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు, ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. చిరు వ్యాపారులు తాత్కాలికంగా ఇబ్బంది పడినప్పటికీ శాశ్వతంగా పరిష్కారం చూపే విధంగా ప్రణాళికలు చేపడుతున్నట్టు చెప్పారు. రూ.15కోట్ల వ్యయంతో సుమారు 344రూములను నిర్మించేందుకు సింగరేణి ముందుకు వచ్చిందని, ఇవన్నింటిని అర్హులైన వారికి అందిస్తామన్నారు. ఈ అభివృద్ధితో గోదావరిఖని ఒక కొత్త రూపును సంతరించుకుంటుందన్నారు. బండలవాగు ప్రాజెక్టు పూర్తిచేసి రైతులకు సాగునీరందిస్తామన్నారు. ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్, ఎమ్మెల్యే సతీమణి మనాలీఠాకూర్, మేయర్ బంగి అనీల్‌కుమార్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, పెద్దెల్లి తేజస్విని, కొలిపాక సుజాత, దుబాసి లలిత, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోషం, కాంగ్రెస్ నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, ఎస్ఓటూ జీఎం రాంమోహన్, డీజీఎం(పర్సనల్) కిరణ్‌బాబు, అధికారులు డీవీరావు, అంజనేయప్రసాద్, హన్మంతరావు పాల్గొన్నారు.



ద్యాన్సులు చేస్తున్న విద్యార్థులు

విద్యతో పాటు క్రమశిక్షణ అవసరం

- సెక్రెడ్ హార్ట్ హైస్కూల్ వార్షికోత్సవంలో ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్

8

ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

- 108సేవలను వినియోగించుకోవాలి

- ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

రామగుండంలో డైవర్షన్ పాలన సాగుతోంది..

- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, జనవరి 11(ఆంధ్రజ్యోతి): రామగుండం నియోజకవర్గంలో డైవర్షన్ పాలన నడుస్తున్నదని, అభివృద్ధి పేరుతో కూల్చివేతలు కొనసాగిస్తున్నారని, చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపకుండా దుకాణాలు కూల్చివేయడంతో వారి జీవితాలు అస్తవ్యస్థమయ్యాయని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. శనివారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి, సుందరీకరణ పేరుతో ఎన్‌టీపీసీ, గోదావరిఖని ప్రాంతాల్లో చిరువ్యాపారుల దుకాణాలు కూల్చివేస్తూ వారి జీవితాలను రోడ్డుమీద పడవేశారని ఆయన ఆరోపించారు. ఎన్నికల సందర్భంలో రాజ్‌ఠాకూర్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దాటవేస్తున్నాడని అన్నారు. రూ.2500 మహిళలకు ఇస్తామన్న పెన్షన్‌ను ఎగవేశారని, రైతు భరోసా రూ.15వేలు ఇప్పటికీ దిక్కు లేవన్నారు. వీటిపై రాజ్‌ఠాకూర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓసీపీ-5 బ్లాస్టింగ్‌లతో పరిసరప్రాంతాల నివాసాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని, ఈ విషయంపై ఎమ్మెల్యే సింగరేణితో మాట్లాడి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, నాయకులు నడిపెల్లి మురళీధర్‌రావు, నారాయణదాసు మారుతి, బొడ్డు రవీందర్, నూతి తిరుపతి, సట్టు శ్రీనివాస్, జక్కుల తిరుపతి, ఇరుగురాళ్ల శ్రావణ్, శేషగిరి, వెంకన్న, సంధ్యారెడ్డి, రాజేష్, అతారోద్దీన్ పాల్గొన్నారు.

విలీన సభను విజయవంతం చేయండి

కళ్యాణ్‌నగర్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): కొత్తగూడెంలో ఈనెల 18న జరిగే ఐఎఫ్‌టీయూల విలీన సభకు కార్మికవర్గం పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం గోదావరిఖని గాంధీనగర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో విలీన సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1978లో గౌహతిలో ఐఎఫ్‌టీయూ రాజకీయ లక్ష్యంతో కార్మిక క్షేత్రంలో ఆవిర్భవించిందని, ఆనాటి నుంచి నేటి వరకు కార్మికవర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటం చేసిందన్నారు. ఐఎఫ్‌టీయూ బలమైన కార్మిక సంఘంగా ఏర్పడి ఉద్యమ నిర్మాణం కోసం, విస్తరణ కోసం కృషి చేస్తుందన్నారు. దేశంలో కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ తాత్కాలిక కార్మికులను వినియోగిస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారని, కనీస చట్టభద్రత హక్కులను కల్పించడంలేదన్నారు. కొత్తగూడెంలో సభకు అనుబంధ కార్మిక సంఘాలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు ఈదునూరి నరేష్, వెంకన్న, అశోక్, శంకర్, బుచ్చమ్మ, దుర్గయ్య, మొగిలి, రవి కుమార్, వెంకటస్వామి, రమేష్, రాజేందర్, కాంతయ్య పాల్గొన్నారు.

పర్యావరణహితంగా టీఎస్‌టీపీపీ..

- త్వరలో 2400 మెగావాట్ల స్టేజ్ 2 నిర్మాణం - సీజీఎం చందన్ కుమార్ సామంత



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్టీపీసీ సీజీఎం చందన్ కుమార్ సామంత

జ్యోతినగర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు(టీఎస్‌టీపీపీ)ను పర్యావరణహితంగా నిర్మించామని ఎన్టీపీసీ చీఫ్ జనరల్ మేనేజర్(హెచ్‌వోపీ) చందన్ కుమార్ సామంత పేర్కొన్నారు. శనివారం ఈడీసీ మిలీనియం హాలులో మీడియాతో ఇంటరాక్షన్ కార్యక్రమంలో సీజీఎం మాట్లాడారు. కాలుష్యాన్ని నియంత్రించేందుకు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. టీఎస్‌టీపీపీని అత్యాధునిక అల్ట్రా సూపర్ క్రిటికల్ టెక్నాలతో నిర్మించామని, దీంతో తక్కువ నీరు, ఇంధనంతో ప్రాజెక్టు ఎక్కువ సామర్థ్యంతో పని చేస్తుందన్నారు. అలాగే తక్కువస్థాయిలో ఉద్గారాలు వెలువడుతాయని తెలిపారు. ప్రాజెక్టు నుంచి వెలువచే సల్ఫర్ డై యాక్సైడ్‌ను 98 శాతం నియంత్రించేందుకు ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్(ఎఫ్‌జీడీ) వ్యవస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. గత ఏడాది సెపెటంబరు నుంచి ఎఫ్‌జీడీ పూర్తిస్థాయిలో పని చేస్తున్నదన్నారు. త్వరలోనే టీఎస్‌టీపీపీ రెండో దశ(ఫేజ్ 2) నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. నిర్మాణానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, 29,345 కోట్ల రూపాయల ప్రాజెక్టు వ్యయాన్ని ఎన్టీపీసీ బోర్డు ఆమోదం తెలిపిందన్నారు. ఈనెల 28న జరిగే ప్రజాభిప్రాయ సేకరణ తరువాత నిర్మాణ పనులు మొదలవుతాయని తెలిపారు. రెండో దశ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 5వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. అలాగే ఎన్టీపీసీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో మరో 176మెగావాట్ల సోలార్ విద్యుత్‌ను విస్తరిస్తున్నామని తెలిపారు. 56 మెగావాట్ల ఫ్లోటింగ్(నీటిలో తేలియాడే) సోలార్, 120 మెగావాట్ల సర్ఫేస్ సోలార్ ప్రాజెక్టును నిర్మిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఎస్‌టీపీపీ ఈ ఆర్థికసంవత్సరం డిసెంబరు వరి నాటికి 7.6 బిలియన్ యనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసిందన్నారు.ఒకేరోజు ప్రాజెక్టులో 37.377 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి జరిగినట్లు తెలిపారు. ప్రాజెక్టులోని 800మెగావాట్ల యూనిట్-1 నిరంతరాయంగా 104రోజులు, యూనిట్-2 నిరంతరాయంగా 183రోజులపాటు విద్యుత్ ఉత్పత్తి చేసినట్లు సీజీఎం చెప్పారు. రామగుండం ఎన్టీపీసీ ప్లాంటులో ఆర్అండ్‌ఎం పనులు పూర్తయ్యాయని, హెచ్‌ఎంఐ, డీఏఈటీపీ వీఎల్‌సీ, ఫ్లేమ్ స్కానర్ వ్యవస్థలను ఆధునికీకరించినట్లు చెప్పారు.

దేశంలోనే రామగుండం ఎన్టీపీసీ అత్యుత్తమ ప్రాజెక్టు

దేశంలోనే రామగుండం ఎన్టీపీసీ(2600మెగావాట్లు)ప్రాజెక్టు అత్యుత్తమమైందని సీజీఎం చందన్ కుమార్ తెలిపారు. నాలుగున్నర దశాబ్దాలుగా దక్షిణాది రాష్ట్రాలకు ఈప్రాజెక్టు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తోందని తెలిపారు. దక్షిణాదిలో అతి పెద్ద ప్రాజెక్టుగా రామగుండం ఎన్టీపీసీ గుర్తింపు పొందిందన్నారు. సమావేశంలో జీఎంలు ఎ.కె.త్రిపాఠి, ఎ.ఆర్.డ్యాష్, సంపత్, సంతోష్ తివారి, కె.సి.సింగ రాయ్, ఏజీఎంలు విజయ్‌కుమార్ సిక్దర్, డి.ఎస్.రావత్ పాల్గొన్నారు.

నాలుగు నెలల ముందే లక్ష్యాన్ని పూర్తి చేశాం..

- మల్లీశ్వరి, సుల్తానాబాద్ ఏపీవో



ఆంధ్రజ్యోతి : సుల్తానాబాద్ మండలంలో ఈ ఏడాది ఉపాధిహామీలో ఏయే పనులు చేశారు?

ఏపీఓ : ఇప్పటి వరకు చెరువులు, కుంటల పూడిక తీయడం, పశువుల గొర్రెల పాకల నిర్మాణాలు, నర్సరీల పరిరక్షణ పనులు చేపట్టాం.

ఆంధ్రజ్యోతి : ఎంత మందికి జాబ్ కార్డులున్నాయి? ఎన్ని పనిదినాలు కల్పించారు?

ఏపీఓ : మండలంలో 11వేల571 మందికి జాబ్ కార్డులు జారీ చేశాం. వారిలో 6 వేల 785 మంది కూలీలు యాక్టీవ్‌గా ఉన్నారు. 2 లక్షల 45వేల పనిదినాల లక్ష్యం కాగా, ఇప్పటివరకు 2లక్షల 70వేల పని దినాలు కల్పించాం.

ఆంధ్రజ్యోతి : ఈ ఏడాది ఎన్ని నిధులు ఖర్చు చేశారు?

ఏపీఓ : ఏడు కోట్ల 68 లక్షల నిధులతో వివిధ పనులు చేయించాం. లక్ష్యాన్ని నాలుగు నెలల ముందే పూర్తి చేశాం.

- సుల్తానాబాద్ (ఆంధ్రజ్యోతి)

న్యూస్ బాక్స్

పతంగి ఎగరవేస్తూ కింద పడి బాలుడికి గాయాలు..

ధర్మారం జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : పండగ సందర్భంగా పతంగి ఎగరవేస్తున్న బాలుడు ఇంటి పైనుంచి కింద పడి తీవ్ర గాయాల పాలైయిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ధర్మారంలోని గౌడ కాలనీకి చెందిన కోనేటి విష్ణు (10) శనివారం ఉదయం పతంగి ఎగురవేసే నిమిత్తం తమ ఇంటి పైకి ఎక్కాడు. పతంగి ఎగురవేసే క్రమంలో ఇంటి పైన గోడ లేక పోవడంతో ఆడుకుంటూ కిందపడి తీవ్రగాయాల పాలయ్యాడు. బాలుడి తలకు తీవ్ర గాయం కాగా, కుడి చెయ్యి విరిగింది. చికిత్స నిమిత్తం విష్ణును 108 అంబులెన్స్ ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

దుప్పట్ల పంపిణీ

రామగిరి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సెంటినరీకాలనీలో వలస కూలీలకు కార్మిక సంఘం నాయకుడు చిలువేరు స్వామి తన సొంత ఖర్చులకు దుప్పట్లను శనివారం అందజేశారు. సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకొని స్వామి తన ఉదారతను చాటుకున్నారు.

బహుమతుల ప్రదానం

రామగిరి, జనవరి 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని సెంటినరీకాలనీ రాణి రుద్రమాదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న స్వర్గీయ శ్రీపాదరావు స్మారక క్రికెట్ పోటీల్లో రెండవ రోజు గెలుపొందిన విజేతల జట్టుకు శనివారం మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ప్లేయర్స్‌కు కాంగ్రెస్ నాయకులు బహుమతులను ప్రదానం చేశారు. క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొంరయ్యగౌడ్, డివిజన్ యూత్ అధ్యక్షుడు బర్లశ్రీనివాస్, ఆర్గనైజర్ మోత్కూరు అవినాష్‌గౌడ్ చేతుల మీదుగా క్రీడాకారులు షీల్డ్‌లను అందుకున్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

మంథనిరూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండగను పురస్కరించుకొని మండలంలోని గద్దలపల్లి గ్రామంలో శ్రీపాద క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శనివారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఐలి ప్రసాద్ ప్రారంభించారు. పోటీలో పాల్గొని విజేతగా నిలిచే జట్టుకు రూ.10,016, రన్నరప్‌కు రూ. 5,016 నగదు బహుమతి అందించనున్నట్లు నిర్వాకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు, క్రీడాకారులు పాల్గొన్నారు.


పెద్దకల్వల నోబెల్ పాఠశాలలో..



కల్వచర్ల కృష్ణవేణి పాఠశాలలో..


మంథనిలోని కాకతీయ పాఠశాలలో..


ఫ్యుట్యూర్ గ్లోబల్ పాఠశాలలో..

జిల్లాలోని పలు విద్యాసంస్థల్లో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో భోగి మంటలు వేసి, పతంగులను ఎగురవేశారు. విద్యార్థినులకు విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థులు వేషధారణలు, గంగిరెద్దుల విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

- ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్


కాల్వశ్రీరాంపూర్ క్రీసెంట్ పాఠశాలలో..


ఈసాలతక్కళ్లపల్లి జెమ్స్ మోడల్ స్కూల్‌లో..


జీడినగర్ యూనివర్సల్ పాఠశాలలో..


కమాన్‌పూర్ కంఫర్ట్ పాఠశాలలో..

వైభవంగా గోదా రంగనాయకుల కల్యాణం


సుల్తానాబాద్‌లో గోదా రంగనాయకుల స్వామి కల్యాణం

సుల్తానాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ పట్టంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం గోదా రంగనాయకుల స్వామి కల్యాణం వైభవంగా జరిగింది. ధనుర్మాసంను పురస్కరించుకుని నెల రోజులుగా తిరుప్పావై వ్రత పాశుర నివేదన వేడుకలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం గోదా రంగనాయకులస్వామి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, హరీష్ కాత్యాయని, ఆలయ చైర్మన్ పల్లా మురళి సదాలక్ష్మి, పల్లా సుధాకర్ లలిత, మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత, వికాస తరంగిణి అధ్యక్షుడు సాదుల సుగుణాకర్, కోఆర్డినేటర్లు సునిత, పొదిల్ల రమేష్, భగవాన్, వనజ, సుభాషిణి, కట్ట రమ తదితరులు పాల్గొన్నారు. కాగా, తిరుప్పావై వ్రత ఉత్సవాలలో భాగంగా శనివారం కూడార్ై నోములు వ్రతాలు ఘనంగా నిర్వహించారు. దాదాపు వంద మంది మహిళలు కూడారై నోములు నోచుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సౌమిత్ర వేణువేదవాచార్యులు వీణ, శ్రావణ్‌కుమార్ హరిణి, కన్నయ్య, రఘు పాల్గొన్నారు.

● పెద్దపల్లి రూరల్ (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొత్తపల్లిలో ప్రతి ఏటా ధనుర్మాసంలో చెన్నకేశ్వర ఆలయంలో జరిగే గోదాదేవి రంగనాయక స్వామి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం చెరువు మహేందర్ రెడ్డి-పద్మజ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించే గోదాదేవి కల్యాణం వేదపండితులు కృష్ణమాచారి, ఉపేందర్‌ల మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పర్వతాల మల్లన్నకు రూ.2లక్షల విరాళం


విరాళం అందిస్తున్న శ్రీనివాసరావు

ధర్మారం జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పర్వతాల మల్లికార్జున స్వామి దేవాలయానికి కాంగ్రెస్ నాయకుడు, వెల్గటూర్ మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు రెండు లక్షల విరాళం అందజేశారు. ఇటీవల ధర్మారానికి చెందిన యాదవ సంఘ నాయకులు హైదరాబద్‌లో పీఎస్ఆర్ కలిసి ఆలయ అభివృద్ధికి సహరించాలని కోరారు. శనివారం స్వామివారిని శ్రీనివాసరావు దర్శించుకొని రెండు లక్షల విరాళం అందజేశారు. పర్వతాల మల్లన్న గుడికి సొంత ఖర్చులతో ధ్వజస్తంభ ఏర్పాటుతో పాటు ఆలయ అభివృద్ధికి సహాయసహాకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు.

వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

పెద్దపల్లి కల్చరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : కలెక్టరేట్‌లో స్వర్గీయ వడ్డే ఓబన్న జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, వడ్డెర సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మాకూ మండలం కావాలి..

(5వ పేజీ తరువాయి)

చెందిన నాయకులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఓదెల మండలంలో 22గ్రామపంచాయతీలు ఉండగా, కొలనూర్ మండల కేంద్రంగా ఓదెల మండలానికి చెందిన ఉప్పరపల్లి, గుండ్లపల్లి, పిట్టల ఎల్లయ్యపల్లి, గోపరపల్లి, హరిపురంతో పాటు పెద్దపల్లి మండలం కొత్తపల్లి, మూలసాల, సుల్తానాబాద్ మండలం రేగడిమద్దికుంట, కాల్వశ్రీరాంపూర్ మండలం అంకంపల్లి, మడిపల్లి గ్రామాలను కలుపుతూ మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఆ పరిసర ప్రాంతాలకు చెందిన గ్రామాల నాయకులు ఎమ్మెల్యే విజయరమణారావు, కలెక్టర్‌ను కలిసి విపతి పత్రాలు సమర్పించారు. అలాగే ధర్మారం మండలంలో 33 గ్రామపంచాయతీలు ఉండగా, దొంగతుర్తి కేంద్రంగా రచ్చపల్లి, రామయ్యపల్లి, ఖానంపల్లి, బుచ్చయ్యపల్లి, నర్సింహులపల్లి, బొట్లవనపర్తి, ఖిలావనపర్తి, పైడిచింతలపల్లి గ్రామాలను కలుపుకుని మండలంగా ఏర్పాటుచేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఆ పరిసర ప్రాంతాలకు చెందిన గ్రామాల నాయకులు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. దీంతో వాళ్ల సానుకూలంగా స్పందించారని ఆయాగ్రామాల నాయకులు చెబుతున్నారు. ఒకటి, రెండు కొత్త మండలాలను చేసే యోచన ఉండగా, మరో నాలుగు మండలాలు కావాలని తెరమీదకు రావడంతో సాధ్యాసాధ్యాలను అధికారులు పరిశీలిస్తున్నారు. మండలం ఏర్పాటు చేయడం ఆషామాషీ వ్యవహారం కాదని, మండల పరిషత్, తహసీల్దార్, వ్యవసాయ శాఖ, మండల విద్యాధికారి కార్యాలయాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్ ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. వీటికి క్యాడర్ స్ట్రెంథ్‌ను మంజూరుచేయాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. మండలాల వ్యవహారం అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలకు ఇరకాటంగా మారింది. ప్రతిపక్ష పార్టీలకు చెందినవారే గాకుండా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం కొత్త మండలాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఒకవేళ ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించి మండలం ఏర్పాటు చేస్తే ఆ క్రెడిట్ అంతా తమకే దక్కాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు భావిస్తున్నారు. అయితే ప్రభుత్వం ఎన్ని మండలాలను మంజూరు చేస్తుందో వేచిచూడాల్సిందే.

3.69 లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరణ..

మంథని, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలోనే అత్యధికంగా మంథని పీఏసీఎస్ ద్వారా రైతుల నుంచి వరి ధాన్యాన్ని సేకరించినట్లు చైర్మన్ కొత్త శ్రీనివాస్ శనివారం తెలిపారు. మండలంలోని 34 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 5237వేల మంది రైతుల నుంచి 3.69లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించి 4983వేల మంది రైతులకు వారి బ్యాంక్ ఖాతాల్లో రూ. 82.39 కోట్లను జమ చేసినట్లు తెలిపారు. మిగితా 254మంది రైతులకు చెల్లించాల్సిన రూ.3.35కోట్లు వివిధ ప్రగతి దశల్లో ఉన్నాయన్నారు. సన్నరకం ధాన్యం విక్రయించిన రైతులకు క్వింటాళ్ళకు రూ. 5 వందల బోనస్ కూడా అదనంగా జమ చేయించినట్లు తెలిపారు.

విద్యతో పాటు క్రమశిక్షణ అవసరం

కోల్‌సిటీటౌన్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ అవసరమని సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ అన్నారు. శనివారం గోదావరిఖని సెక్రెడ్ హార్ట్ హైస్కూల్ ఆవరణలో పాఠశాల 60వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై జీఎం జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. పారిశ్రామిక ప్రాంతంలో 60 ఏళ్లుగా విద్యాసేవలందిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం పలు అంశాలలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్యప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మరియ గోరేటి, ప్రిన్సిపల్ ఆరోగ్యమేరి, టికిలా, పాస్టర్ రాయపరెడ్డి, దయానంద్‌గాంధీ, ఎన్‌సీసీ ఫస్ట్ ఆఫీసర్ జ్యోత్స్న ఉపాధ్యాయులు, సిబ్బంది, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

అంతర్గాం, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): ప్రజాసంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు అనుబంధంగా ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా 108ను ప్రారంభించి మాట్లాడారు. మండల పరిధిలోని 16గ్రామాల ప్రజలు 108సేవలను వినియోగించుకోవాలన్నారు. అనంతరం బ్రాహ్మణపల్లి రైతు వేదికలో 18 మంది కల్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. తహసీల్దార్ తూము రవీందర్ పటేల్, జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న కుమారి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉదయ్ కిరణ్, కాంగ్రెస్ నాయకులు పెండ్యాల మహేష్, మడ్డి తిరుపతి గౌడ్, పేంద్రు హనుమాన్‌రెడ్డి, పూదరి సత్తయ్యగౌడ్, ఆవుల గోపాల్ యాదవ్, పానగంటి సత్తయ్య, జూల లింగయ్య, బరుపటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగ సంప్రదాయలకు నిలయం..


ముగ్గును పరిశీలిస్తున్న అన్నయ్యగౌడ్

సుల్తానాబాద్ , జనవరి 11: (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ తెలుగువారి ఆచార వ్యవహార సంప్రదాయాలకు నిలయమని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్‌నగర్‌లో శనివారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన అన్నయ్యగౌడ్ మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు. ఎంపిక చేసిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పండుగులు, వాటి విశిష్టతలు భవిష్యత్తు తరాల వారికి తెలియజెప్పే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అరేపల్లి రాహుల్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, కౌన్సిలర్ పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ కోసం బాలికలు కరాటే నేర్చుకోవాలి

మంథని, జనవరి 11(ఆంధ్రజ్యోతి): సమాజంలో జరుగుతున్న నేరాలు, ఘోరాల నేపథ్యంలో బాలికలు, మహిళలు ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని మున్సిపల్స్ చైర్‌పర్సన్ పెండ్రి రమ-సురేష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, వైస్‌చైర్మన్ శ్రీపతి బానయ్య, మాజీ సర్పంచ్ వొడ్నాల శ్రీనివాస్‌లు సూచించారు. స్థానిక ఎస్ఎల్‌బీ గార్డెన్స్‌లో మంథని షోటోకాన్ కరాటే ఇన్‌స్ట్రక్టర్ కోండ్ర నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టుల్లో గ్రేడింగ్ టెస్టును శనివారం నిర్వహించారు. షోటోకాన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య పర్యవేక్షించారు. విద్యార్థులను సీనియర్ మాస్టర్లు పర్శ బక్కయ్య, శంకర్, కౌన్సిలర్ వీకే. రవి, అజీంఖాన్‌లు అభినందించారు.

దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్న ప్రధాని..


బీజేపీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న బల్మూరి వనిత

కోల్‌సిటీ, జనవరి 11(ఆన్‌లైన్): దేశాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నారని బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షురాలు బల్మూరి వనిత అన్నారు. శనివారం రఘుపతిరావునగర్‌లోని ఆమె నివాసంలో పలువురు బీజేపీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారని, నిరుద్యోగ యువకులకు ఉపాధితో పాటు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి కృషి చేస్తున్నారని చెప్పారు. బీజేపీకి ఆకర్షితులై యువత పార్టీలో చేరుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అమరేందర్‌రావు, బూడిద రమేష్, మల్లారెడ్డి, శివ కుమార్, భరత్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సమాచారం

షిఫ్టు వేళల మార్పు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి


సేఫ్టీ ఆఫీసర్‌కు వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : సింగరేణిలో పని వేళల మార్పు నిర్ణయాన్ని యాజమాన్యం ఉపసంహరించుకోవాలని కోరుతూ శనివారం ఓసీపీ-3 బేస్‌వర్క్‌షాప్, ఎస్అండ్‌డీ, సీహెచ్‌పీ, ఫేజ్-2 సీహెచ్‌పీ కార్మికులు అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ప్రొడక్షన్ మేనేజర్, సేఫ్టీ అధికారులకు కార్మికుల సంతకాలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. పని వేళల మార్పు పట్ల కార్మికులు అంసతృప్తితో ఉన్నట్లు వారు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న పని వేళలతో అనేక రకాల ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఉదయం 5 గంటల షిఫ్టు అంటే దూరప్రాంతాల నుండి వచ్చే కార్మికులకు అసౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. షిఫ్టు వేళల మార్పు రక్షణ, ఉత్పత్తిపై ప్రభావం చేసే అవకాశాలు ఉన్నాయని అన్నారు. యాజమాన్యం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రస్తుతం కొనసాగుతున్న సమయాలను యథావిధిగా కొనసాగించాలని కోరారు.

ఆందోళన కలిగిస్తున్న హఠాన్మరణాలు

- పోస్ట్ కొవిడ్ ప్రభావమంటున్న వైద్యులు

గోదావరిఖని, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికుల హఠాన్మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎలాంటి రోగ లక్షణాలు లేకుండానే ఉన్నఫలంగా కుప్పకూలిపోతున్నారు. ఓసీపీ-3లో గ్రీజర్ హెల్పర్ సామాల సాంబమూర్తి.. ఆర్జీ-2 ఏరియా వర్క్‌షాప్‌లో దుర్గం చంద్రయ్య.. ఓసీపీ-3 కేబుల్ ఆపరేటర్ సమ్మయ్య... ఇప్పుడు జీడీకే 2ఇంక్లైన్‌లో గొల్లపెల్లి నరేష్‌కుమార్.. ఇలా సింగరేణి కార్మికులు బొగ్గు బాయిల మీద, బస్తీల్లో, ఇంట్లో పిట్టల్లా రాలిపోతున్నారు. అందరివి గుండెపోటు మరణాలే.. ఇందులో సగం మందికి ఎలాంటి వైద్యపరమైన అనారోగ్యాలు కానీ, గుండెపోటుకు ముందుండే లక్షణాలు కానీ ఏవీ లేనివాళ్లే.. వయోపరిమితి కూడా లేదు. 30ఏళ్ల నుంచి 60ఏళ్ల వరకు అన్ని వయసులవారు గుండెపోటుతో కుప్పకూలిపోయి చనిపోతున్నారు. కనీసం వైద్య సేవలందించే వరకు కూడా బ్రతకడం లేదు. ఇది మొత్తం సింగరేణి వ్యాప్తంగా ఇలాగే జరుగుతున్నది. గతంలో సింగరేణిలో బొగ్గు బాయి ప్రమాదాలతో సంవత్సరానికి 10నుంచి 20మంది చనిపోయేది. కానీ ఇప్పుడు గుండెపోట్లతో సింగరేణి కార్మికులు సంవత్సరానికి 40 నుంచి 50మంది చనిపోతున్న విషాద సంఘటనలు నెలకొంటున్నాయి. ఇది మొత్తం సింగరేణి కార్మిక కుటుంబాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. చనిపోయిన కార్మికుల కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా మాట పక్కనపెడితే అర్థంతరంగా కార్మికులు ఇలా చనిపోవడంతో కుటుంబాలు కోలుకోలేని పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఈ గుండెపోట్లకు కారణాలను వైద్యులు కూడా సాంకేతికంగా విశ్లేషించలేకపోతున్నారు. కొవిడ్ సమయంలో పాజిటివ్ వచ్చిన వారు ఇలాంటి గుండెపోట్లకు గురవుతున్నారని వైద్యులు చెబుతున్నారు. పోస్ట్ కొవిడ్ ప్రభావమే గుండెపోటు మరణాలు పెరగడానికి కారణమని పేర్కొంటున్నారు. కార్మికులు శ్రమజీవులైనప్పటికీ శారీరక వ్యాయామాలు లేకపోవడం, లైఫ్‌స్టైల్‌లో వచ్చిన మార్పు, పరిమితి లేకుండా మద్యం సేవించడం, మాంసాహారం అధికంగా తీసుకోవడం ఒబేసిటీ బారినపడి హార్ట్ ఎటాక్‌లకు గురవుతున్నారని వైద్యులు చెబుతున్నారు. దీనికి తోడు కోల్‌బెల్ట్ ప్రాంతంలో అత్యధికంగా పెరిగిపోతున్న కాలుష్యం కూడా కారణంగా విశ్లేషిస్తున్నారు. అలాగే ఆహార పదార్థాల్లో పెరుగుతున్న కల్తీ కూడా గుండెపోట్లకు, క్యాన్సర్‌లకు కారణమవుతోందని చెబుతున్నారు. ఇప్పటికైనా సింగరేణి కోల్‌బెల్ట్ ప్రాంతంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

పోస్ట్ కొవిడ్ ప్రభావమే..

- కిరణ్ రాజ్ కుమార్, సింగరేణి అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్



సింగరేణి కార్మికుల గుండెపోటు మరణాలకు పోస్ట్ కొవిడ్ ప్రభావమే అత్యధికంగా ఉంది. గుండెపోటుతో మరణించిన కార్మికుల్లో ఎక్కువ మంది కొవిడ్ బారిన పడిన వారే ఉన్నారు. మారుతున్న జీవన విధానంలో మార్పులు కూడా అవసరం. అధిక బరువు కూడా గుండెపోటు మరణాలకు కారణమవుతున్నది. ఇందుకు కొంత వాతావరణ కాలుష్యం, సరైన నీటి శుద్ధి లేకపోవడం కూడా ప్రభావ కారణాలుగా పేర్కొనవచ్చు. ఆహారపదార్థాల కల్తీపై నిఘా పెట్టాల్సి వైద్యం ఎంత అందు బాటులో ఉన్నా వ్యక్తిగత జీవన శైలిని మార్చుకోవడం మంచిది.

సంస్థ భవిష్యత్తు యువ ఉద్యోగుల చేతుల్లోనే..

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 11(ఆంధ్రజ్యోతి):సింగరేణి భవిష్యత్తు యువ ఉద్యోగుల చేతుల్లోనే ఉన్నదని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య పేర్కొన్నారు. ఎక్స్‌టర్నల్ మేనేజ్‌మెంట్ ట్రైనీ అభ్యర్థుల శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. ఈసందర్భంగా నిమ్ శిక్షణా కేంద్రంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి జీఎం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. శిక్షణలో నేర్చుకున్న అంశాల ద్వారా సంస్థ అభివృద్ధికి నిర్వర్తించాల్సిన బాధ్యతల పట్ల అవగాహన కల్పించబడినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం రాముడు, డీజీఎం నిమ్ హుస్సేనీ, సింటార్స్ జీడీజీఎం విజయ్‌కుమార్, అధికారులు మురళీకృష్ణ, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

వకీల్‌పల్లె గని సమస్యలు పరిష్కరించాలని వినతి

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 11(ఆంధ్రజ్యోతి): వకీల్‌పల్లె గని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం ఐఎన్‌టీయూసీ నాయకులు మేనేజర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణరెడ్డి ఈసందర్భంగా మాట్లాడారు. ఇటీవల కార్మికులు గుండె సంబంధిత వ్యాధులతో పని స్థలాల్లో మరణించడం, పరిస్థితి విషమంగా ఉన్న సమయంలో ఆసుపత్రికి తీసుకెళ్ళడంలో ఆలస్యం అవడంతో మరణించిన ఘటనలు జరిగినట్టు తెలిపారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గనిపై అంబలెన్స్ అందుబాటులో ఉంచాలని, డిస్పెన్సరీలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పిట్ సెక్రెటరీ నున్న జగదీష్, కుమ్మరి విజయ్, అంజయ్య, భూమయ్య, రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్, శ్రావణ్, శ్రీకాంత్ ఉన్నారు.

విశ్రాంతి భవనం నిర్మించాలి

రామగిరి, జనవరి 11(ఆంధ్రజ్యోతి) : సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసీపీ-2లో విశ్రాంతి భవనం నిర్మాణం చేపట్టాలని శనివారం ప్రాజెక్టు అధికారి వెంకటరమణ, మేనేజర్ రామారావు, సంక్షేమాధికారి మురళీలకు ఈపీ ఆపరేటర్స్, కార్మికులు వినతి పత్రం అందజేశారు. బ్రేక్ డౌన్ సమయంలో ఆపరేటర్‌లు విశ్రాంతి తీసుకొనేందుకు వీలుగా విశ్రాంతి భవనం నిర్మాణం చేపట్టాలని వినతిలో పేర్కొన్నారు. విశ్రాంతిగది లేని కారణంగా తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు.

బస్టాండ్‌లో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి



కరీంనగర్ బస్టాండ్‌లో అధికారులకు సూచనలు ఇస్తున్న ఏసీపీ వెంకటస్వామి

కరీంనగర్ క్రైం, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికులు బస్టాండ్‌లలో అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి అన్నారు. శనివారం కరీంనగర్ బస్టాండ్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆర్టీసీ అధికారులతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పండుగ సందర్భంగా బస్టాండ్‌లో రద్దీ ఎక్కువగా ఉండనున్నందున పిక్‌పాకెటింగ్, చైన్ స్నాచింగ్ ఘటనలు జరగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టామన్నారు. బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేసేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిప్యూటీ రీజనల్ మేనేజర్ భూపతిరెడ్డి, ఒకటో డిపో మేనేజర్ విజయ మాధురి, ఆర్టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ సురేష్, కార్గో ఇన్‌చార్జి రామారావు, వన్‌టౌన్ ఎస్‌ఐ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

పోలీసుల పేరు చెప్పి డబ్బులు వసూలు

● ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

కరీంనగర్ క్రైమ్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): పోలీసులమని చెపుతూ వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేసిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు కొత్తపల్లి ఎస్‌ఐ సాంబ మూర్తి తెలిపారు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన మహమ్మద్ అజ్మత్‌పాషా శుక్రవారం తన ఆటోలో నలుగురిని తీసుకుని వేములవాడ దర్శనానికి వచ్చారు. శనివారం తెల్లవారుజామున తిరిగి వెళుతుండగా కొత్తపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని అసిఫ్‌నగర్ వద్ద ఇద్దరు వ్యక్తులు ఆటోను ఆపారు. తాము పోలీసులమని చెప్పి వాహనానికి సంబంధించిన పత్రాలు చూపించాలని అడిగారు. మొబైల్ ఉన్న ధ్రువీకరణ పత్రాలను చూపిస్తే అవి సరిపోవని, ఒరిజినల్ పత్రాలు చూపించాలని, లేకపోతే డబ్బులు చెల్లించాలని బెది రించారు. అనుమానం వచ్చిన అజ్మత్‌పాషా వారి గుర్తింపు కార్డులు చూపించాలని అడగడంతో అక్కడి నుంచి పారిపోయారు. దీంతో అతడు కొత్తపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారణ జరిపిన పోలీసులు బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన చక్రాల రాజు, గొట్టిముక్కల విజయ్ అనే యువకులను అదుపులోకి తీసుకున్నారు.

కోడిపందేల స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

● ఇద్దరి అరెస్టు, కోడిపుంజు స్వాధీనం



పట్టుబడిన నిందితుడు

కరీంనగర్ క్రైం, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ శివారులోని రేకుర్తిలో కోడిపందేలు నిర్వహిస్తున్న స్థావరంపై శనివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఈ ఘటన లో రేకుర్తి ఇందిరమ్మకాలనీకి చెందిన సయ్యద్ బురాన్(54), ఒక మైనర్ పట్టుబడ్డారు. కోడి పుంజును, 500 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని కొత్తపల్లి పోలీసులకు అప్ప గించినట్లు కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ ఏసీపీ గోపతి నరేందర్ తెలిపారు. నిందితులపై కొత్తపల్లి పోలీసుఠాణాలో సంబంధిత సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశామని కొత్తపల్లి ఎస్‌ఐ సాంబమూర్తి తెలిపారు.

ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి మృతి

శంకరపట్నం, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం కొత్తగట్టు గుట్టపైన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామా నికి చెందిన పేరాల శ్రీకాంత్‌రావు (41) ఈ నెల 9న రాత్రి కొత్తగట్టు గుట్ట మీద పురుగుల మందు తాగి తండ్రి ప్రభాకర్‌రావుకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చాడు. విషయం తెలుసుకున్న తండ్రి వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని శ్రీకాంత్‌ను వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. తన కుమారుడికి పెళ్లి సంబంధాలు కుదరడం లేదని మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని, మృతిపై ఎలాంటి అనుమానం లేదని, మృతుడి తండ్రి ప్రభాకర్‌రావు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కొత్తపల్లి రవి తెలిపారు.

గూడ్స్ వ్యాన్‌ను ఢీకొన్న లారీ : డ్రైవర్‌కు తీవ్రగాయాలు.

మానకొండూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామ సమీపంలో గూడ్స్ వ్యాన్‌ను లారీ ఢీకొన్న ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానిక సీఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. హన్మకొండ నుంచి కరీంనగర్ వెళ్తున్న గూడ్స్ వ్యాన్‌ను హుజూరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న లారీ వెనకాల నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో వ్యాను బోల్తా పడగా డ్రైవర్ సంతోష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

సింగరేణి సెక్యూరిటీగార్డు ఆత్మహత్య

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 11(ఆంధ్రజ్యోతి): ఆర్జీ-3 ఏరియా ఎస్‌అండ్‌పీసీ విభాగం సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న ఆవుల శివప్రతాప్(49) శనివారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గోదావరిఖని చౌరస్తా ఏరియాలో ఉండే శివప్రసాద్ శుక్రవారం సాయంత్రం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు పలు మార్లు ఫోన్ చేసినా స్పందిచకపోవడంతో శివప్రసాద్ ఆచూకీ కోసం గాలించారు. గోదావరిఖని మిలీనియం క్వార్టర్స్ వెనక చెట్ల పొదల్లో చెట్టుకు లుంగీతో ఉరి వేసుకున్న శివప్రసాద్ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు.

సోషల్ మీడియాలో అసభ్యకరంగా మహిళల ఫొటోలు

జగిత్యాల క్రైం, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): దొంగచాటుగా మహిళల ఫొటోలు తీసి, ఇన్‌స్టాగ్రాంలో పోస్టుచేసిన గుర్తు తెలియని వ్యక్తిని గుర్తించిన బాధిత మహిళలు జగిత్యాల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా కేంద్రంలో కొన్ని రోజులుగా మార్కెట్, బస్టాండ్, షాపింగ్ మాల్ తదితర ప్రాంతాల్లో సంచరించే మహిళల ఫొటోలను వారికి తెలియకుండా దొంగచాటుగా తీస్తూ వాటిని ఇన్‌స్టాగ్రాంలో పోస్టు చేస్తున్నాడు. మహిళల ఫొటోలు ఇన్‌స్టాగ్రాంలో చూసి బాధిత మహిళలు పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. సంబంధిత ఐడీని గుర్తించి పోస్టులు చేస్తున్న గుర్తు తెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వేణుగోపాల్ పేర్కొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

తంగళ్లపల్లి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం అంకిరెడ్డిపల్లి శివారులో అక్రమంగా తరలిస్తున్న ఎనమిది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని, ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాంమోహన్ తెలిపారు. శనివారం అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. రెండు వాహనాలను సీజ్ చేశామని, విభూతి రాజేష్‌ను రిమాండ్‌కు తరలించామని పేర్కొన్నారు.

పుస్తెల తాడు అపహరణ

ధర్మపురి, జనవరి 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలో సుగుణమ్మ అనే మహిళను గుర్తు తెలియని మహిళ కత్తితో బెదిరించి రెండు తులాల బంగారు పుస్తెల తాడు శనివారం అపహరించింది. మధ్యాహ్నం ఇంట్లో ఒంటరిగా ఉన్న సుగుణమ్మ వద్దకు సదరు మహిళ వచ్చి కత్తి చూపించి బెదిరించింది. అనంతరం ఆమె మెడలోని పుస్తెల తాడు ఎత్తుకెళ్లింది. విషయం తెలుసుకున్న ఎస్సై ఉదయ్‌కుమార్ వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కథలాపూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాండ్ర్యాల క్రాస్ రోడ్డు వద్ద ఎదురెదురుగా బైకులు ఢీకొన్న ఘటనలో శనివారం సాయంత్రం బీమారం మండలం రాజలింగంపేటకు చెందిన గుగ్గిళ్ల గంగరాజం (52) అనే వృద్ధుడు మృతి చెందాడు. ఎస్‌హెచ్‌వో రాంచంద్రం కథనం ప్రకారం.. గంగరాజం చింతకుంటకు బంధువుల ఇంటికి వెళ్లాడు. బైక్‌పై తిరుగు ప్రయాణంలో తాండ్ర్యాల క్రాస్ రోడ్డు వద్దకు రాగానే ఎదురుగా వచ్చిన రుద్రంగికి చెందిన వ్యక్తి వేగంగా ఢీకొట్టాడు. దీంతో తీవ్ర గాయాల పాలైన గంగరాజంను ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందాడు.


నరసింహుడి సన్నిధిలో లోకాయుక్త చైర్మన్ పూజలు



లోకాయుక్త వెంకటరాములును సన్మానిస్తున్న ఈవో సంకటాల శ్రీనివాస్

ధర్మపురి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని తెలంగాణ లోకాయుక్త చైర్మన్ జస్టిస్ సీవీ వెంకటరాములు శనివారం సందర్శించారు. ఆలయ వేద పండితులు, అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు అర్చకులు ఆయనను ఆశీర్వదించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ స్వామి శేష వస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు సీహెచ్ రమణయ్య, సూపరిం టెండెంట్ ద్యావల్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంబరాల సంక్రాంతి









● ముగ్గుల ప్రాశస్త్యం....

కరీంనగర్ కల్చరల్: సంక్రాంతి లక్ష్మీ ఆగమనానికి సంకేతం. శ్రీమన్నారాయణునితో కలిసి లక్ష్మీదేవి రంగురంగుల ముగ్గుల రథానెక్కి వస్తుందంటారు. ఈ రోజు ముగ్గులకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. పూర్వకాలం ఒక గ్రామంలోని వాడలో తొలి ఇంట వేసిన రథం ముగ్గును కలుపుతూ అన్ని ఇళ్ల వారు ముగ్గులను వేస్తూ అందరికీ శుభాలు కలగాలని ఆశించేవారు. ఇప్పుడు ఎవరి ఇళ్ల ఎదుట వారు అందమైన విభిన్న రూపాల్లో వివిధ రంగులతో ఉన్న ముగ్గులు వేస్తున్నారు. సామాజిక ప్రసార మాధ్యమాల్లో వారు వేసిన ముగ్గులను పెట్టి ఆనందిస్తున్నారు. లక్ష్మీతోపాటు సంక్రాంతి పురుషుడు, బలి చక్రవర్తి ఇంటికి వచ్చి శుభాలనిస్తారనే భావనతో ప్రతి ఇంటిని ఆవు పేడతో అలికి ముగ్గులు పెట్టి పేడతో గొబ్బెమ్మలను తయారు చేసి, పసుపు కుంకుమలను అలంకరించి కూరపిండి ఆకు, రేగుపళ్లు, నువ్వులు పెట్టి ముగ్గుల్లో ఉంచుతారు. రాక్షసుల బాధ భరించలేని లక్ష్మీదేవి గోమయంలో దాగి ఉండగా ఆ రూపమే గొబ్బెమ్మ అని చెప్పుతూ పూజించే సాంప్రదాయం అనాదిగా వస్తుంది. చిన్నా పెద్దా తలంటు స్నానాలాచరించి, నూతన వస్త్రాలు ధరించి పెద్దలకు నమస్కరించి తమ పితృ దేవతలకు ఉత్తమ లోకాలు ప్రాప్తించాలని అనేక దానాలు చేస్తారు. సకల సౌభాగ్యాలు కలగాలని పిండి వంటలు చేసి పితృ దేవతలకు, నివేదన చేసి తాము తింటారు. హరిదాసులు, గంగి రెద్దుల వారు, బసవన్నలు, జంగమ దేవరలు, బుడబుక్కల వారికి ధాన్యాదులు దానంచేస్తారు. మహిళలు పౌష్య లక్ష్మికి స్వాగతం పలుకుతూ భర్తలు పండించిన ధాన్యాదులను గాదెలలో నింపుకొని మురిసిపోతారు. మహిళలు, యువతులు నోములు పంచుకొని వాయినాలు ఇచ్చుకొని పెద్దల, ముత్తైదువుల ఆశీస్సులు పొందుతారు.

● బసవన్నల సందడి

సిరిసిల్ల (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి వేళ గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల పాటలతో గ్రామాలు, పట్టణాల్లో సందడి నెలకొంటుంది. సంక్రాంతి పండుగకు రైతుల కష్టానికి ప్రతి ఫలంగా ధాన్యం ఇంటికి చేరుతుంది. ఈ క్రమంలో గంగిరెద్దులవారు సంక్రాంతి పండుగకు కొన్ని రోజుల ముందు నుంచే ఊరూరా సంచారం చేస్తారు. మూడు నాలుగు కుటుంబాలు గ్రామాలు, పట్టణాల్లో పర్యటిస్తాయి. ప్రదర్శనలిస్తూ ఆ ఊరు జనం ఇచ్చే ధాన్యం, డబ్బు తీసుకుంటాయి. ఈ సందర్భంగా బసవన్నలను ప్రత్యేకంగా అలంకరిస్తారు. గంగిరెద్దులవారు సన్నాయి, బూర, డోలు, చేతిలో కంచుతో చేసిన చిన్న చేగుంట, నెత్తిన రంగుల తల గుడ్డా, మూతి మీద కోరమీసాలు, చెవులకు కమ్మల జోడు, వారు వీరు ఇచ్చిన నల్లకోటు, భుజం మీద కండువ, చేతికి వెండి మురుగులు, నోసట నామాలతో కనిపిస్తారు. వారి ఆటల్లో ఎద్దు నోటిలో తమ మెడను ఇరికించి చూపిస్తారు. వాయిద్యానికి అనుకూలంగా గజ్జెలతో బసవన్న నృత్యం చేయడం ఆకట్టుకుంటుంది.

- ఇళ్లలో పిండివంటల ఘుమఘుమలు
- గ్రామాల్లో గంగిరెద్దులు.. హరిదాసులతో పండుగ శోభ
- వాకిళ్లలో రంగవల్లులు
- నోముల పంపిణీకి అతివలు సిద్ధం

● హరిదాసులు ప్రత్యేక ఆకర్షణ

సిరిసిల్ల (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండగకు మరో ఆకర్షణ హరిదాసుల ఆటాపాట. పండగవేళ ఉదయమే 'హరిలో రంగ హరి' అంటూ హరిదాసులు ఇంటింటా తిరుగుతారు. ప్రత్యేక వేషధారణ, కాషాయం లేదా ఎరుపు ధోవతి, తిరునామాలు, మెడలో పూలదండ, తలపై పూలతో అలంకరించిన అక్షయపాత్ర, భుజానికి తంబూర చేతుల్లో చిరుతలతో కనిపిస్తారు. సంక్రాంతి వేళ ఇంటింటా తిరుగుతూ ఆదాయాన్ని సమకూర్చుకుంటారు. ప్రజలకు సకల శుభాలు కలగాలంటూ భగవంతున్ని వేడుకుంటూ పాటలు పాడుతారు.





● కనువిందు చేసే పతంగులు...

సాయంత్రం చిన్నారులు, యువత గాలి పటాలనెగరేస్తూ విశాల విశ్వంలో తామొక్కరే అన్నట్లుగా ఆనందంతో, ఆహ్లాదంతో ఊహల్లో తేలిపోతారు. ఇదో ఘనంగా న్విహించే వేడుక. పతంగులను తయారు చేయడానికి, కొనడానికి ముందస్తుగానే సిద్ధమవుతారు. కొన్ని ప్రాంతాల్లో పంతంగుల పోటీలు కూడా నిర్వహిస్తారు. విభిన్న ఆకృతుల్లో పతంగులను తయారు చేసి లేదా కొని కనువిందు చేసే వాటిని విశాల ఆకాశంలో వదులుతూ వాటి పయనాన్ని చూస్తూ ఆనందిస్తారు. ఎంత





నులి వెచ్చని చలిమంటలు.. ఆడపడుచుల వేలి కొసలలో రంగువల్లుల రూపంలో దాగిన అద్భుత ప్రతిభ.. ఇళ్ల ఎదుట ఇంద్రధనుస్సుల వంటి ముగ్గులు.. నింగిన గాలి పటాలై ఎగిరే మనసులు.. పసడి పంటలు.. భోగి పండ్లు, బొమ్మల కొలువులు, పిండి వంటలు, గొబ్బిళ్లు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, బుడుబుక్కల వారి ఢమరుక శబ్దాలు, ఆలయాల్లో జే గంటలు.. ఇదే తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతి. నూతన క్రాంతి పథంలో పయనించేందుకు సంక్రాంతి పర్వదినం రాబోతుంది. ఈ పండుగకు మహిళలు, యువతులు ముగ్గులతో, చిన్నారులు, యువత నింగిలో పతంగులను ఎగురవేస్తూ స్వాగతం పలుకుతున్నారు.

● మార్కెట్‌లో సందడి



కరీంనగర్ కల్చరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండగ వచ్చేసింది. ఈ పండుగకు కావాల్సిన ముగ్గులు, నోములు, పూలు, పండ్లు, వస్త్రాల కొనుగోళ్లు మార్కెట్‌లో జోరుగా సాగుతున్నాయి. నాలుగైదు రోజులుగా కొనుగోళ్లతో మార్కెట్ కిటకిటలాడుతోంది. ఏ షాపు చూసినా జనంతో నిండుగా కనిపిస్తోంది. 13, 14, 15 తేదీల్లో పండుగను జరుపుకోనున్నారు. ఈ దిశలో కొనుగోలు కాస్త ముందుగా జరిగితే బాగుంటుందని భావించిన జనం పండుగకు కావల్సిన వస్తువుల కొనుగోళలలో నిమగ్నమయ్యారు.

● ముగ్గుల రంగులు...

టవర్‌సర్కిల్, పొట్టి శ్రీరాములుచౌక్, మార్కెట్‌రోడ్ వేంకటేశ్వరాలయం ప్రాంతంతోపాటు రోడ్లపై ముగ్గుల రంగుల షాపులు వెలిశాయి. మహిళలు ముగ్గుల కోసం రంగులు కొనుగోలు చేస్తున్నారు. మెరుపుల కలర్‌లు పావు కిలో ప్యాకెట్ 20 నుంచి 30 రూపాయల వరకు పలుకుతుండగా మామూలు రంగులు 50 గ్రాములకు 20 రూపాయలు పలుకుతున్నాయి.

ముగ్గుల సాంచెలు, గిరకలు 10 నుంచి 25 రూపాయల వరకు లభిస్తున్నాయి.

● నోములకు గిరాకీ బాగా పెరిగింది. పలు ప్రాంతాల నుంచి నోము వస్తువులు తీసుకువచ్చి మార్కెట్‌లో 10 రూపాయల నుంచి 3 వేల వరకు అమ్ముతున్నారు. చిన్నగిన్నెలు, స్టీల్ సామగ్రి, పూజా సామగ్రి, ప్లాస్టిక్ వస్తువులు, దేవతావిగ్రహాలు, మొంటెల వాయినాలు లభిస్తున్నాయి.

● చిలకలు, బత్తీసలు...

పిల్లలకు భోగి పండ్లతో పాటు చిలకలు, బత్తీసల దండలు వేయడం ఆచారంగా వస్తోంది. మహిళలు నోములలో చిలకలు ఉంచి ఇస్తారు. చిలకలకు, బత్తీసలకు గిరాకీ పెరిగింది. 40 రూపాయలకు పావుకిలో చొప్పున అమ్ముతున్నారు.

● పూలు, పండ్లు... గొబ్బెమ్మల సామగ్రి...

మార్కెట్‌లో పూలు, పండ్లు విరివిగా లభిస్తున్నాయి. బంతి, చేమంతి, మల్లె వంటి పూలు 35 రూపాయలకు పావుకిలో, 50 రూపాయలకు అరకిలో చొప్పున అమ్ముతున్నారు. గ్రామీణ ప్రాంత రైతులు, మహిళలు గొబ్బెమ్మల సామాగ్రి, మామిడాకు, గుమ్మడికాయలు, రేగుపండ్లు, గరిక, నవ ధాన్యాలు, పేడ తెచ్చి అమ్ముతున్నారు. రేగు పండ్లకు గిరాకీ పెరిగింది.



● రెడీమేడ్ ఫుడ్స్‌కు గిరాకీ

ఇళ్లలో సంక్రాంతి సందడి మొదలైనట్లుగానే మార్కెట్‌లో సైతం నోరూరించే రకారకాల పిండి వంటలు చేసి ఇస్తున్నారు. ప్రస్తుతం పిండి వంటలకు గతంలో కంటే డిమాండ్ పెరిగిందని దుకాణాల యజమానులు చెబుతున్నారు. ఉద్యోగ రీత్యా నగరాల్లో, పట్టణాల్లో ఉండేవాళ్లు, చిన్న చిన్న కుటుంబాలకు చెందిన వాళ్లు, సొంతూళ్లకు వెళ్లలేని వారు ఎక్కువగా రెడీమెడ్ పిండి వంటకాలను కొంటున్నారు. గారెలు, అప్పాలు, అరిసెలు, చకినాలు ఎక్కువగా కొంటున్నారు. దీంతో పది మందికి ఉపాధి లభించడంతోపాటు మంచి ఆదాయం లభిస్తుందని దుకాణదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కిలోకు రూ. 280 నుంచి రూ. 350 వరకు విక్రయిస్తున్నారు.



● నోరూరించే పిండి వంటలు



జగిత్యాల (ఆంధ్రజ్యోతి): సరదాల సంక్రాంతి వచ్చింది. ప్రతి ఇల్లు పిండి వంటలతో ఘుమఘుమలాడుతోంది. చకినాలు, గారెలు, అరిసెలు, నువ్వుల లడ్డులు, మురుకులు, కారప్పూస, జంతికలు,చేగోడీలు, రవ్వ లడ్డులు, కారా బూంది, బూంది లడ్డూలను మహిళలు తయారు చేస్తున్నారు. మూడు రోజుల సంక్రాంతి పండుగ కోసం పిండి వంటల తయారీలో మహిళలు బిజిబిజీగా కనిస్తున్నారు. ఇంటిల్లిపాది పిండి వంటలు తయారు చేయడంలో నిమగ్నం కావడంతోపాటు ఇరుగు, పొరుగు, కాలనీ వాసులు, బంధు, మిత్రులను ఆహ్వానిస్తారు. మరికొందరు ఉరుకులు, పరుగుల జీవితంలో ఇంట్లో వంటకాలు చేసుకోవడం తగ్గించి మార్కెట్లో దొరికే వాటిపైనా ఆధారపడుతున్నారు. ఇంట్లో మూకుడు పెట్టాలని, పిండి వంటలు చేయాలని వస్తున్న సంప్రదాయం ప్రకారం పలువురు మహిళలు పిండి వంటలు చేస్తున్నారు.

సంక్రాంతి వస్తే సందడే సందడి



- అయిత అనిత, జగిత్యాల

సంక్రాంతి వచ్చిందంటే చాలు.. ఏ ఇంట చూసినా సందడి కనిపిస్తుంది. వారం రోజుల ముందు నుంచే పిండి వంటల తయారీ, కొత్త బట్టలు కుట్టించుకోవడం, పతంగులు, గంగిరెద్దుల ఆటలు పండగకు మరింత శోభను తెచ్చిపెడుతాయి. తరతరాలుగా వస్తున్న సాంప్రదాయాలను మరవకుండా ఇంటిల్లిపాది ఆనందాలతో గడుపుతుంటారు.

పిండి వంటలు చేయాల్సిందే..



- అడిగొప్పుల రజిని, జగిత్యాల

సంక్రాంతి పండుగకు ప్రతీ యేటా తప్పనిసరిగా పిండి వంటలు చేయాల్సిందే..సకినాలతో పాటు అరిసెలు, గారెలు, మురుకులు, పిండి వంటలను తయారు చేస్తుంటాము. పిండి వంటలు తయారు చేసే క్రమంలో ఇరుగు పొరుగును పిలుచుకోవడం, వాళ్ల ఇంట్లో తయారీ సమయంలో మేము వెళతాం.

● అతివలకు ప్రత్యేకం.. నోములు



సుల్తానాబాద్ (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగకు మహిళలు నోముకోవడం ఆనవాయితీ. ఈ ఆచారం తరతరాలుగా వస్తోంది. నేటి తరం వారు కూడా దీన్ని ఆచరిస్తూ పండుగల విశిష్టత, సంప్రదాయ, ఆచార వ్యవహారాలను భవిష్యత్తు తరాలవారికి అందిస్తున్నారు. ఆడపడుచులకు వివాహం కాగానే సంక్రాంతి పండుగకు పుట్టింటి నుంచి నోము తెచ్చుకుంటారు. లేదా అత్తవారింటి నుంచి సంక్రమిస్తుంది. పెళ్లికాని యువతులు వివాహం కోసం, పెళ్లి అయిన వారు సంతానం కోసం, ముఖ్యంగా సౌభాగ్యం కోసం నోముకుంటారు. చుట్టుపక్కల వారందరిని పిలిచి రకరకాల పాత్రలు, బొమ్మలను పంచుతారు. లేదా నోముకున్న వారే ఇంటింటికీ తిరుగుతూ ఇస్తూ ఉంటారు. సంక్రాంతి నోములతో ప్రతీ తెలుగు వారి ఇంట కుటుంబ సభ్యులు, బంధువులతో సందడిగా మారుతుంది. ఏ నోము అయినా ముఖ్యంగా సౌభాగ్యం లక్ష్యంగా చేస్తుంటారు.

సౌభాగ్యవతి నోములు



- బాదం వాణి, సుల్తానాబాద్

సంక్రాంతి పండుగ రోజున సౌభాగ్యవతి నోము నోచుకుంటారు. తమ ముత్తయిదవతనం కలకాలం ఉండాలని ఈ వ్రతం చేస్తారు. ఇందులో నువ్వులు బెల్లంతో నోచుకుంటారు. దువ్వెనలు, అద్దాలు, కాటుక, గాజులు, పసుపు, కుంకుమ వంటి ముత్తైయిదవతనానికి సంబంధించిన వాటితో నోచుకుంటారు. మకర సంక్రమణ రోజే ఇవి నోచుకుంటారు.

కూడారై నోము అత్యంత ప్రధానమైనది




- సౌమిత్రి హరిణి, గృహిణి సుల్తానాబాద్

సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలు నోచుకునే అత్యంత ప్రధానమైన నోము కూడారై నోము వ్రతం.. సంక్రాంతికి ముందే నోముకు సంబంధించిన పనులను పూర్తి చేసుకుంటాము. నూట ఎనిమిది గంగాళాలతో మహిళలు ఈ వ్రతం చేసుకుంటారు. చాలామంది ఎంతో వైభవంగా కూడారై నోములో పాల్గొని తరిస్తారు.

నవజాతి నిర్మాణానికి పునాది

● స్వామి బోధనలు యువతకు దిక్సూచి ● నేడు వివేకానంద జయంతి



సిరిసిల్ల/గణేశ్‌నగర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): "బలమే జీవనం.. బలహీనతే మరణం.. సమస్త శక్తి నీలోనే ఉంది.. లక్ష్యసాధనలో ఎన్ని కష్టాలైనా అనుభవించేందుకు సిద్ధంగా ఉండు.. కానీ విజయాన్ని సాధించేదాకా విడిచి పెట్టకు".. అని నిత్యం యువతను ప్రేరేపిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపా రు.. స్వామి వివేకానంద. ఆయన స్వరం ప్రపంచవ్యాప్తంగా యువకుల గుండెల్లో ప్రేరణగా నేటికీ నిలిచి ఉంది. ప్రపంచ దేశాలు స్వామి వివేకానంద అందించిన సూక్తులను యువతకు బోధిస్తూ ఎంతో మందిని ఉత్తేజపరుస్తున్నారు. యువతను మేల్కొల్పడానికి స్వామి వివేకానంద ఆశాజ్యోతిగా కనిపిస్తున్నారు. 39 ఏళ్ల జీవితంలో భారతజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు. జనవరి 12న వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

● స్వామి వివేకానంద జీవితం

స్వామి వివేకనంద అసలు పేరు నరేంద్రనాథ్ దత్త. ఆయన తల్లిదండ్రులు భువనేశ్వరిదేవి విశ్వనాథ్ దత్తలు. 1863 జనవరి 12న పశ్చిమబెంగాల్‌లోని కలకత్తా నగరంలో జన్మించారు. రామకృష్ణ పరమహంసకు ప్రియమైన శిష్యుడు స్వామి వివేకానంద. ఎన్నో దేశాలు తిరిగి భారతదేశపు ఆధ్యాత్మిక విలువలని వివరించారు. స్వామిజీ చికాగోలో చేసిన ఉపన్యాసం ఇప్పటికీ చరిత్రలో నిలిచిపోయింది. వివేకానందుడు గొప్ప తాత్వికుడు. తత్వశాస్త్రంలోనే కాక సామాజిక, రాజకీయంగా ఉపయోగపడే బోధనలు చేశారు.

● యువతకు సందేశం

యువశక్తి తలుచుకుంటే సాధ్యం కానిదంటూ ఏదీ లేదని వివేకానందుడు పేర్కొన్నాడు. ఇనుప కండలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం మనసులో ఉన్న యువత ఈ దేశానికి కావాలని వివేకానందుడు కోరుకున్నారు. వజ్ర సంకల్పం కలిగి ఉండాలని సూచించారు. తన అద్భుత ప్రసంగంతో పాశ్చాత్యుల హృదయాలను సైతం చూరగొన్న భారతీయ తత్వవేత్త. యువతను ప్రోత్సహించిన స్వామి వివేకానంద కేవలం ఒక సన్యాసి మాత్రమే కాదు. గొప్ప దేశభక్తుడు, మేధావి, గొప్ప దార్శనికుడు. అందుకే ఆయన భవిష్యత్ తరాలకు మార్గదర్శి అయ్యారు.

వివేకానంద బోధనలు ఇష్టం



సిరి చందన, విద్యార్థిని

స్వామి వివేకానంద బోధనలు, సూక్తులు చాలా ఇష్టం. వీటి ద్వారా శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. సేవాగుణం అలవడుతుంది. విద్యార్థుల కోసం స్వామి వివేకానంద జీవిత విశేషాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తే బాగుంటుంది.

సమాజంలో గౌరవంగా జీవించాలి



లింగంపల్లి మహేశ్వరి, విద్యార్థిని

స్వామి వివేకనంద బోధనలను అలవర్చుకొని గౌరవంగా జీవించాలి. దేశ అభివృద్ధికి వెన్నుముకగా నిలవాలి. పర్యావరణ పరిరక్షణ, అవినీతి నిర్మూలన కోసం పనిచేయాలి. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి



వి.శ్రీనివాస్‌గౌడ్, డీవైఎస్‌వో, కరీంనగర్

నేటి పోటీ ప్రపంచంలో యువత అడ్డంకులను ఆత్మ విశ్వాసంతో ఎదుర్కోవాలి. ప్రతి ఒక్కరూ వివేకానందుడి బోధనలతో ప్రేరణ పొందాలి. క్రమశిక్షణతో యువత మెరుగైన సమాజం కోసం పాటు పడాలి. స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలి.

సాయం కోరితే స్పందించాలి



గాలిపెల్లి కుమార్, కరీంనగర్ చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి

ఆపదలో ఉన్నవారు సాయం కోరితే యువత తక్షణమే స్పందించాలి. స్వామి వివేకానంద స్ఫూర్తితో ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడుతున్నా. వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తున్నా.

అంజన్న సన్నిధిలో భక్తుల సందడి

మల్యాల, జనవరి 11(ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానం శనివారం భక్తులతో సందడిగా మారింది. వేలాదిగా వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో అభిషేక పూజలు చేశారు. అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారిని కూడా దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

● ప్రముఖుల పూజలు

కొండగట్టు అంజన్నను శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. తెలంగాణ లోకాయుక్త జస్టిస్ చింతపల్లి వెంకట్‌రాములు, రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ దంపతులు మొక్కులు చెల్లించుకున్నారు. వేర్వేరుగా కొండపైకి వచ్చిన వారికి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. వారి వెంట సీఐ నీలం రవి, ఎస్సై నరేశ్‌కు మార్, పర్యవేక్షకులు చంద్రశేఖర్, ఏఎస్‌ఐ చిలుక శ్రీనివాస్ ఆలయ అర్చకులు, సిబ్బంది ఉన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి ఒకరి మృతి

బీర్‌పూర్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తూ బావిలో జారిపడి కొల్వాయి గ్రామానికి చెందిన కస్తూరి వెంకన్న (47)అనే వ్యక్తి శనివారం మృతి చెందినట్లు ఎస్సై కుమారస్వామి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. తుంగూర్ గ్రామ శివారులోగల తన పొలానికి కాలువ ద్వారా నీరు వస్తున్నాయో లేదో చూడడానికి వెంకన్న వెళ్లాడు. ఒడ్డు వెంబడి నడుచుకుంటూ వెళ్తుండగా కాలు జారి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు తెలిపారు.

భూ కబ్జా కేసులో ఇద్దరి రిమాండ్

సిరిసిల్ల క్రైం, జనవరి 11(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడిన సిరిసిల్ల పట్టణం పెద్దూరు గ్రామానికి చెందిన సలేంద్రి బాలరాజు, గంగుల బాలయ్యను శనివారం రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. సిరిసిల్ల పట్టణం పెద్దూరు శివారులో సర్వే నంబరు 408లో 2.5 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని సిరిసిల్ల తహసీల్దార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టామని పేర్కొన్నారు. దర్యాప్తులో బాలరాజు, బాలయ్యపై వేర్వేరుగా కేసులు నమోదు చేసినట్లు, అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

వెల్గటూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిషన్‌రావుపేట స్టేజి వద్ద శనివారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో పలువురికి గాయాలు కాగా క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. కిషన్‌రావుపేటకు చెందిన దంపతులు నర్సింహచారి, నాగరాణిలు ద్విచక్ర వాహనంపై చొప్పదండి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో కిషన్‌రావుపేట స్టేజి వద్ద వారి వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఇరువురికి గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. వరంగల్- రాయపట్నం రాష్ట్ర రహదారిపై కిషన్‌రావుపేట స్టేజీ వద్ద శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో అదుపు తప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టి బోల్తా పడి పలువురికి గాయాలయ్యాయి. స్తంభంపల్లి మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో చదువుతున్న పిల్లలను సంక్రాంతి సెలవులకు తీసుక వెళ్లడానికి గోదావరిఖని ప్రాంతానికి చెందిన తల్లిదండ్రులు ఆటోలో వస్తున్నారు. మార్గ మధ్యలో కిషన్‌రావుపేట వద్ద ఆటో అదుపు తప్పి రోడ్డు పక్కన గల విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

గంజాయి కాల్చివేత

సిరిసిల్ల క్రైం, జనవరి 11(ఆంధ్రజ్యోతి): డిస్ట్రిక్ట్ డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో 83 కేసుల్లో పట్టుకున్న దాదాపు 26కిలోల 437 గ్రాముల గంజాయిని ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో శనివారం కాల్చివేశారు. మానకొండూరు మండలంలోని ఈదులగట్టపల్లిలో వెంకటరమణ ఇన్సినేటర్స్ కామన్ బయోమెడికల్ వెస్ట్ ట్రీట్మెంట్ ఫెసిలిటీలో నేషనల్ డ్రగ్ డిస్పోజల్‌లో భాగంగా నిషేధిత గంజాయిని శాస్త్రీయ పద్ధతిలో తగులబెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీసీఆర్‌బి సీఐ శ్రీనివాస్, ఆర్‌ఐ రమేశ్ పాల్గొన్నారు.

ఎస్‌యూ పరీక్షల నియంత్రణ అదనపు అధికారిగా శ్రీవాణి



శ్రీవాణికి నియామక పత్రం ఇస్తున్న ఎస్‌యూ వీసీ ఉమేష్‌కుమార్

గణేశ్‌నగర్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): శాతవాహన విద్యాలయంలో అర్థశాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ కోడూరి శ్రీవాణిని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అదనపు అధికారిణిగా, అర్థశాస్త్ర విభాగపు అధిపతిగా నియమిస్తూ రిజిస్ట్రార్ రవికుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాతవాహన విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ ఉమేష్‌కుమార్‌కు, రిజిస్ట్రార్ రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. పారదర్శకంగా విశ్వ విద్యాలయ పరీక్షల నిర్వహణకు కృషి చేస్తానని శ్రీవాణి తెలిపారు.